బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డికి నోటీసు

హైదరాబాద్, జూలై 10 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఇంటి ముట్టడి కేసులో రెండో ముద్దాయి, బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డికి బంజారాహిల్స్ పోలీసులు 41(ఏ) సీఆర్పీసీ నోటీసు ఇచ్చారు. సీఐని కలిసి రెండు రోజుల్లో సమాధానం ఇస్తామని బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు తెలిపారు.

ఎమ్మెల్సీల అనర్హతపై గతంలాగే వ్యవహరిస్తా: గుత్తా

నల్లగొండ ప్రతినిధి, జూలై 10 (నమస్తే తెలంగాణ): గతంలో పార్టీలు మారిన ఎమ్మెల్సీల అనర్హత పిటిషన్లపై అప్పటి శాసనమండలి చైర్మన్లు ఏ విధంగా వ్యవహరించారో.. చట్టంలో ఏముందో.. కోర్టులు ఏం తీర్పులు ఇచ్చాయో.. ప్రస్తుతం పార్టీ మారిన ఎమ్మెల్సీల అనర్హత పిటిషన్లపై తాను కూడా ఆ పద్ధతిలోనే నిర్ణయం తీసుకుంటానని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లగొండలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు.

నిధుల కోసం భూముల తాకట్టా?

- అలా చేస్తే పరిశ్రమలు ఎలా వస్తాయి?
- మన యువతకు ఉద్యోగాలు ఎలా?
- ప్రమాదకరమార్గాన్ని ఎంచుకున్న సర్కారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- హాస్టళ్ల నిర్వహణ తీరుపై వ్యంగ్యాస్త్రాలు

హైదరాబాద్, జూలై 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ఆర్థిక రంగాన్ని సరిగ్గా నడపడం చేతకాని రేవంత్ సర్కార్, ఇప్పుడు నిధుల సమీకరణ కోసం ప్రమాదకరమైన మార్గాన్ని ఎంచుకున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ పరిశ్రమల శాఖకు చెందిన రూ.20 వేల కోట్ల విలువైన 400 ఎకరాల ప్రభుత్వ భూములను ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలకు తనఖాపెట్టి రూ.10 వేల కోట్లు సమీకరించాలని భావిస్తున్నట్టు, దీనికి మధ్యవర్తిగా ఒక మర్చంట్ బ్యాంకర్‌ను పెట్టి వారికి రూ.100 కోట్ల కమీషన్ ఇచ్చేందుకు సిద్ధమైనట్టు మీడియాలో వస్తున్న కథనాలను కోట్ చేస్తూ ఆయన బుధవారం ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. తెలంగాణ ప్రగతి శాశ్వతంగా కుంటుపడి, కొత్తగా పెట్టుబడులు, పరిశ్రమలు రాక, ఉద్యోగాలు రాక, మన బిడ్డలకు కొలువులు రాకుండా పోయే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. కోకాపేట, రాయదుర్గం వంటి ప్రాంతాల్లోనే ఎక్కువగా ఐటీ పరిశ్రమలు వస్తున్నాయని, అలాంటిచోట 400 ఎకరాలు ప్రైవేట్ సంస్థలకు తనఖా పెట్టడం అనాలోచిత చర్య అని విమర్శించారు. రాష్ట్రంలో ఏడు నెలలుగా పారిశ్రామికరంగం స్తబ్దుగా మారిందని, కొత్తగా పెట్టుబడులు రావడం లేదని, ఉన్న కంపెనీలు కూడా ప్రోత్సాహం లేక పక్కచూపులు చూస్తున్నాయని పేర్కొన్నారు. పరిశ్రమలకు ఇవ్వాల్సిన భూములను రాజకీయ ప్రయోజనాల కోసం తాకట్టు పెడితే కంపెనీలు ఎలా వస్తాయని, కొత్తగా మన యువతకు ఉద్యోగాలు ఎట్లా వస్తాయని ప్రశ్నించారు.

చిట్టెలుకలు, బల్లి పడిన టిఫిన్లు..

'పురుగుల అన్నం. నీళ్ల చారు. బల్లిపడిన టిఫిన్లు.. చిట్టెలుకలు తిరిగే చట్నీలు' అని రాష్ట్రంలో హాస్టళ్ల దుస్థితిపై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ పాలనలో హాస్టళ్ల దయనీయంగా మారాయని ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తంచేశారు. 'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలంటే మొత్తానికి కాంగ్రెసోళ్లు వచ్చి పెద్ద మార్పే తెచ్చారు' అని ఎద్దేవా చేశారు. మొన్న భువనగిరి సాంఘిక సంక్షేమ పాఠశాలలో కలుషితాహారం తిన్న విద్యార్థి విషాదాంతం, నిన్న కోమటిపల్లి హాస్టల్లో ఉప్మాలో బల్లి పడి 20 మంది విద్యార్థులకు వాంతులు, సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ హాస్టల్‌లో చట్నీలో చిట్టెలుక దర్శనంతో విద్యార్థుల బెంబేలు' అని సర్కారు హాస్టళ్ల తీరుపై విమర్శలు గుప్పించారు. విషాహారం పెడితే విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీ ఎవరు? తల్లిదండ్రులకు భరోసా ఏది? అని ప్రశ్నించారు. హాస్టళ్లలో కలుషితాహారం వల్ల పిల్లలు దవాఖానల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. సర్కారు అస్తవ్యస్త విధానాలే ఇందుకు కారణమని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరచి భావి పౌరుల ప్రాణాలకు భరోసా ఇవ్వాలని సూచించారు.

తెలంగాణభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గాదరి కిశోర్‌కుమార్

రేవంత్‌రెడ్డి శాడిస్ట్ సీఎం

- పనికిమాలిన, తెలివితక్కువ ముఖ్యమంత్రి
- నీట్‌పై రాహుల్‌నూ దీక్ష చేయుమంటవా?
- ఓయూలో పోలీసుల దమనకాండ
- కేటీఆర్, హరీశ్‌రావుకు దీక్షలు కొత్తకాదు
- డీఎస్సీని వాయిదా వేయాలి: గాదరి కిశోర్

హైదరాబాద్, జూలై 10 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి శాడిస్ట్ సీఎం అని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. దేశంలో అత్యంత పనికిమాలిన, తెలివితక్కువ సీఎం రేవంతేనని తీవ్ర విమర్శలు చేశారు. పరీక్షల వాయిదాపై కేటీఆర్, హరీశ్‌రావును ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోమంటున్న రేవంత్ రెడ్డి.. నీట్‌పై రాహుల్‌గాంధీని కూడా దీక్ష చేయుమంటున్నారా? ఆయన కూడా చనిపోవాలని కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. 'తెలంగాణ ప్రజలు దరిద్రం నెత్తిన మీద పెట్టుకున్నాం.. రేవంత్‌రెడ్డి దీక్ష చేస్తే తెలంగాణకు పట్టిన పీడ, శని, దరిద్రం పోతుంది' అని ప్రజలు కోరుకుంటున్నారంటే బాగుంటుందా? అని అన్నారు. రాహుల్‌గాంధీని కూడా నీట్‌పై దీక్షకు కూర్చోబెట్టాలని సీఎంకు చురక అంటించారు. సీఎంగా ఉండి ఆయన భాష, శాడిజం ఏమిటి? అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థాయికి తగిన భాష, మాటలు మాట్లాడాలని హితవు చెప్పారు. ఉద్యమ సమయంలోనూ ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు అడుగు పెట్టలేదని, సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ఓయూలో పోలీసులు దమనకాండను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. టెట్ ఫలితాలు రాగానే డీఎస్సీ పెడితే ఏ విధంగా ప్రిపేర్ కావాలని అభ్యర్థులు అడుగుతున్నారని, అందుకే డీఎస్సీని వాయిదా చేయాలని కోరుతున్నారని వెల్లడించారు. టెట్‌కు, డీఎస్సీకి కనీసం 45 రోజులు గడువు ఉండాలని, ఆ సోయి రేవంత్‌రెడ్డికి లేదని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్వీ మద్దతుగా నిలిచిందని తెలిపారు. ఇటీవలే 9 వేల మంది ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించారని, ఆ 9 వేల పోస్టులను కూడా డీఎస్సీలో కలిపాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ఇప్పటికే అన్ని ఉద్యోగాలను అమ్ముకున్నారని, తెలంగాణలో వసూలు చేయాలి.. ఢిల్లీకి కప్పం కట్టాలి.. అనేదే రేవంత్ విధానం అని ఆరోపించారు. మహబూబ్‌నగర్‌లో నిరుద్యోగులను అవమానించేలా రేవంత్ మాట్లాడారని, నిరుద్యోగుల కోసం రాహుల్‌గాంధీని అశోక్‌నగర్‌కు తీసుకురాలేదా? ప్రశ్నించారు. కేటీఆర్, హరీశ్‌రావు దీక్ష చేసి చనిపోవాలని అనేలా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని, వారికి దీక్షలు కొత్త కాదని, తెలంగాణ కోసం దీక్ష చేసినప్పుడు రేవంత్‌రెడ్డి సమైక్యాంధ్రకు మద్దతుగా టీడీపీలో చంద్రబాబు పక్కన ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనుషులు చనిపోవాలని కోరుకునే రేవంత్‌రెడ్డి లాంటి సీఎం దేశంలో మరెవరూ లేరని మండిపడ్డారు. పరీక్షలను వాయిదా వేయాలని గతంలో మాట్లాడిన కోదండరాం ఎక్కడికి వెళ్లారని, ఎమ్మెల్సీ పదవి కోసం నోరు విప్పడం లేదా? అని ఎద్దేవా చేశారు. పరీక్షలు వాయిదా వేస్తే కోచింగ్ సెంటర్లకు వందల కోట్లు వస్తాయని అంటున్న రేవంత్.. కోచింగ్ సెంటర్ నడిపిన రియాజ్‌కు గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ఎలా ఇచ్చారు? ఆయన ఎంత సంపాదించుకున్నారు? అని నిలదీశారు. గ్రూప్ - 1కు 1:100 నిష్పత్తిలో పిలవాలని అసెంబ్లీలో భట్టి మాట్లాడలేదా? భట్టి, రేవంత్ ముక్కు నేలకు రాసి నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పచ్చ కామెర్లు ఉన్నోడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుందన్నట్టు, ఈ మధ్య పచ్చ నేతతో కలిసిన తర్వాత రేవంత్ పచ్చకామెర్లు ముదిరాయని విమర్శించారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు పల్లా ప్రవీణ్‌రెడ్డి, వల్లమల్ల కృష్ణ, మంద సురేశ్, కడారి స్వామియాదవ్, పడాల సతీశ్, జహీర్ ఖాన్, జంగం అవినాశ్, శ్రీకాంత్‌గౌడ్, యుగేందర్‌రెడ్డి, రవినాయక్ పాల్గొన్నారు.

సర్కారు అణచివేతలను ఆపండి

- రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ
- విద్యార్థులు, ఉద్యోగార్థులు, జర్నలిస్టులపై దాడులు
- హక్కుల ఉల్లంఘనలో పోటీ పడుతున్న ప్రభుత్వం
- జోక్యం చేసుకోవాలని గవర్నర్‌కు దాసోజు శ్రవణ్ వినతి

హైదరాబాద్, జూలై 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు కొనసాగిస్తున్న అణచివేతను ఆపేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్‌నేత దాసోజు శ్రవణ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. ఓయూలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, ఉద్యోగార్థులు, జర్నలిస్టులపై జరుగుతున్న వరుస దాడులను ఆయన గవర్నర్‌కు రాసిన లేఖలో ఉదహరించారు. ప్రజాపాలన పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర సాధన పోరాటానికి ప్రతీకగా నిలిచిన ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై సీఎం రేవంత్ రెడ్డి సర్కారు అణచివేతకు పాల్పడుతున్నారని ఉదహరించారు. ప్రజాస్వామిక హక్కుల ఉల్లంఘనలో రాష్ట్ర ప్రభుత్వం పోటీపడుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థుల శాంతియుత నిరసనలను, నిరాహార దీక్షలపై ప్రభుత్వం స్పందించకపోగా అణచివేత చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. వరుస ఘటనలపై జోక్యం చేసుకొని బాధిత సమాజంతో సర్కారు చర్చలు జరిపి వాటిని పరిష్కరించేలా మార్గదర్శనం చేయాలని దాసోజు శ్రవణ్ గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

ప్రజాపాలన కాదు.. దగాపాలన

- రాష్ట్రంలో నిరుద్యోగులపై దమనకాండ
- సమైక్యవాదుల కోసం రేవంత్ తాపత్రయం
- ఎస్సీ, బీసీ మంత్రులు, అధికారులకు అవమానం
- నిరుద్యోగుల నడ్డి విరిచేలా సీఎం వ్యవహారం
- పోలీసుల చేతికి రాజ్యం : బాల్క సుమన్

తెలంగాణభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

హైదరాబాద్, జూలై 10 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో నడిచేది ప్రజాపాలన కాదని, అన్నివర్గాలను దగాచేసే పాలన అని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ధ్వజమెత్తారు. సంక్షేమ, యూనివర్సిటీ క్యాంపస్ హాస్టళ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ అనేది సాధారణ విషయంగా మారిందని, చట్నీల్లో ఎలుకలు, అన్నంలో బల్లులు వస్తున్నాయని, కలుషితాహారం తిని భువనగిరిలో ఒకరిద్దరు విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణభవన్‌లో బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ యూనివర్సిటీల్లో 2014కు ముందు పరిస్థితులు నెలకొన్నాయని, యూనివర్సిటీలకు పూర్తిస్థాయి వైస్‌చాన్స్‌లర్లు లేరని, నిరుద్యోగులపై ప్రభుత్వం దమనకాండ సాగిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. యూనివర్సిటీ హాస్టళ్లల్లో కరెంటు కూడా తీసేస్తున్నారని తెలిపారు. ఉగ్రవాదులను వెంటాడినట్టు విద్యార్థులు, నిరుద్యోగులను వెంటాడుతున్నారని, రేవంత్ రెడ్డి పాలనలో ఎస్సీ, బీసీ మంత్రులు, అధికారులకు అడుగడుగునా అవమానాలు ఎదురవుతున్నాయని చెప్పారు. యాదాద్రిలో ఉప ముఖ్యమంత్రి భట్టి, కొండా సురేఖకు, బల్కంపేట ఎల్లమ్మతల్లి సాక్షిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అవమానం జరిగిందని గుర్తుచేశారు. దళిత ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడని, రేవంత్ పాలనలో మాటల్లోనే తప్ప చేతల్లో సామాజిక న్యాయం లేదని, కార్పొరేషన్ చైర్మన్ల నియామకంలో సామాజిక న్యాయం జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యే స్వయంగా రేవంత్‌రెడ్డి సామాజిక న్యాయంపై సోషల్ మీడియాలో నిరసన స్వరం వినిపిస్తే కొన్ని గంటల్లోనే ఆ ఎమ్మెల్యేపై ఒత్తిడి తెచ్చి వ్యాఖ్యలను డిలీట్ చేయించారని గుర్తుచేశారు. మహబూబ్‌నగర్‌లో నిరుద్యోగులు, విద్యార్థులను సీఎం అవమానించేలా మాట్లాడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగులను నడ్డివిరిచేలా రేవంత్‌రెడ్డి వ్యవహారం ఉన్నదని, అందరి గొంతులు నొక్కుతున్నాడని, పోలీసులను అడ్డం పెట్టుకుని నిరసనలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. సమైక్య పాలనను మించి రేవంత్‌రెడ్డి పాలన నడుస్తున్నదని ఆరోపించారు.

జర్నలిస్ట్‌ల గొంతునొక్కుతున్నారు

ఓయూలో జర్నలిస్ట్‌పై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం జర్నలిస్టుల గొంతునొక్కుతున్నదని సుమన్ విమర్శించారు. సమస్యలపై గొంతెత్తుతున్న ప్రతివర్గానికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రేవంత్ కడప వెళ్లి షర్మిల కోసం ఊరూరా తిరుగుతా అంటున్నారని, సమైక్యవాదుల కోసం రేవంత్ తాపత్రయపడుతున్నారని చెప్పారు. చంద్రబాబు వచ్చిన తీరు, ఓయూలో పోలీసుల దమనకాండ చూస్తుంటే మనం తెలంగాణలోనే ఉన్నామా? లేక సమైక్యరాష్ట్రంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతున్నదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు పల్లె రవికుమార్, ఇస్లావత్ రామచంద్రునాయక్, తుంగ బాలు, రవీందర్‌రెడ్డి, రాజా రమేశ్ పాల్గొన్నారు.

ఉద్యమకాలాన్ని గుర్తుచేస్తున్నారు

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

హైదరాబాద్, జూలై 10 (నమస్తే తెలంగాణ): ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న ఉద్యోగార్థుల కార్యక్రమాల కవరేజీకి వెళ్లిన జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను మాజీ ఎమ్మెల్యే, టీయూడబ్ల్యూజే నాయకులు చంటి క్రాంతికిరణ్ ఖండించారు. జర్నలిస్టులపై ఓయూలో జరిగిన ఘటన ఉద్యమ కాలం నాటి సన్నివేశాన్ని గుర్తుచేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను, జర్నలిస్టులనే లక్ష్యంగా చేసుకొని అణచివేత పాలనకు శ్రీకారం చుట్టిందనే అభిప్రాయాలు కలుగుతున్నాయని ఆరోపించారు. ఉద్యమకారులు, జర్నలిస్టులపై పోలీసుల దాడులను ఆపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దేవేందర్‌రావుది ముమ్మాటికీ రాజకీయ హత్యే

- బాధిత కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ
- నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

రాయపర్తి, జూలై 10: వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బుర్హాన్‌పల్లి తాజా మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్‌రావు హత్య ముమ్మాటికీ రాజకీయ హత్యేనని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. బుధవారం ఆయన బుర్హాన్‌పల్లికి వెళ్లి దేవేందర్ రావు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ.. పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ఎక్కడా శాంతి భద్రతలకు విఘాతం కలుగలేదని గు ర్తుచేశారు. కాంగ్రెస్ సర్కారు కొలువుదీరిన ఆర్నెళ్లలోనే హత్యలు, మానభంగాలు, దొంగతనాలు, దోపిడీలతో రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందని మండిపడ్డారు. సర్పంచ్‌గా దేవేందర్‌రావు గ్రామ సమగ్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయనది ముమ్మాటికీ రాజకీయ హత్యేనని, నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వెస్ట్‌జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ జీడీ సూర్యప్రకాశ్‌తో ఫోన్‌లో మాట్లాడి కేసును ఛేదించాలని కోరారు. బుధవారం దేవేందర్‌రావు అలియాస్ బోరు బండి దేవన్న అంత్యక్రియలు ఆయన స్వగ్రామంలో జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

హక్కుల కోసం కలిసికట్టు పోరాటం: ఆర్ కృష్ణయ్య

రవీంద్రభారతి, జూలై 10: పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలిసికట్టుగా బీసీ సంఘాల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ మేధోమథన సదస్సు సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్‌కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు పలు యూనివర్సిటీల ప్రొఫెసర్లు, 28 బీసీ సంఘాలు, 36 కుల సంఘాలు, 48 ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు. పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ సంస్థలో బీసీ రిజర్వేషన్లను 34శాతం నుంచి 52 శాతానికి పెంచిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లను 100శాతం పెంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, కాంగ్రెస్ మాజీ రాజ్యసభ సభ్యుడు వీ హన్మంతరావు, నీల వెంకటేశ్, ఎర్ర సత్యనారాయణ, మల్లేశ్‌యాదవ్, రామకృష్ణ, అనంతయ్య పాల్గొన్నారు.

మూడు నెలలు సమయం అడిగితే తప్పా?

- బీఆర్ఎస్, యువజన విభాగం ఆధ్వర్యంలో ధర్నా
- తహసీల్దార్ ఆఫీసుల్లో వినతిపత్రాల సమర్పణ

గార్లలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకులు

నమస్తే నెట్‌వర్క్, జూలై 10: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న డీఎస్సీ పరీక్షలను మూడు నెలలపాటు వాయిదా వేయాలని బీఆర్ఎస్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, చర్ల, అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట, చంద్రుగొండ, భద్రాచలం, అశ్వారావుపేట మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట బుధవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం మొండివైఖరి వీడి నిరుద్యోగ అభ్యర్థుల అభ్యర్థనను పట్టించుకోవాలని, డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులను పెంచాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కావాలనే పరీక్షలను వెంటవెంట నిర్వహించేందుకు సిద్ధపడుతున్నారని విమర్శించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్, నాయకులు సత్యవరపు సంపూర్ణ, నారం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకుడు కట్టా రమేశ్ తహసీల్దార్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సాయి కుమార్, పాషా, శీలంశెట్టి రమేశ్, ఎండీ ఖదీర్‌బాబా, పానుగంటి రాధాకృష్ణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ సచివాలయం ముట్టడి

వీఆర్పీ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

ఖైరతాబాద్, జూలై 10 : నిరుద్యోగులపై ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ విద్యార్థుల రాజకీయ పార్టీ (వీఆర్పీ) ఆధ్వర్యంలో సచివాలయాన్ని బుధవారం ముట్టడించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు యెచ్చు శ్రీనివాస్ నేతృత్వంలో విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో సచివాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని పలువురిని అరెస్ట్‌చేశారు. గ్రూప్-2, 3 పోస్టుల పెంపు, డీఎస్సీ వాయిదా, 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ డిమాండ్లతో కొన్నిరోజులుగా ధర్నాలు, నిరసన చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని విద్యార్థి నేతలు వాపోయారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నిరుద్యోగ భృతి రూ.4వేలు అందించాలని, జీవో 46 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఆర్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇజ్జగిరి కమలాకర్, పాక నవీన్ బాబు, సాత్వికారెడ్డి, మహేశ్, అనికేత్, అనిల్‌కుమార్, నరేశ్ పాల్గొన్నారు.

చార్జ్‌షీట్‌నుంచి కేంద్ర మంత్రుల తొలగింపుపై అభ్యంతరం

నాంపల్లి కోర్టులు, జూ లై 10 (నమస్తే తెలంగాణ): ఇటీవలి ఎన్నికల ప్రచారం సందర్భంగా కోడ్ ఉల్లంఘించారంటూ నమోదైన కేసులో బీజేపీ నేతలు, కేంద్ర మంత్రులు అమిత్‌షా, కిషన్‌రెడ్డి పేర్లను తొలగించడంపై పీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జీ నిరంజన్ బుధవారం అభ్యంతరం తెలిపారు. ఈ కేసులో చార్జ్‌షీట్ దాఖలు చేసిన మొఘల్‌పురా పోలీసులు సరైన సాక్ష్యాధారాలు లేవంటూ కేంద్ర మంత్రుల పేర్లను తొలగించారు. అయితే తమవద్ద కీలక అధారాలున్నాయని, వాటిని కోర్టుకు సమర్పించేందుకు సమయం ఇవ్వాలని నిరంజన్ తరపు న్యాయవాది కోర్టును కోరారు. దీంతో కేసును సెప్టెంబర్ 2కు వాయిదా వేస్తూ 8వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కవిత ఉత్తర్వులు జారీ చేశారు.

SALAR JUNG MUSEUM, HYDERABAD

e-Publishing Notice

Tenders are in invited under e-publishing platform for Supply, fixing and Installation including Site Work of Tensile Structure for main walkway entrance in Salar Jung Museum.
Tenderers can download the tender schedules from procurement site i.e **www.eprocure.gov.in/CPPP.** Submission of tenders offline at Salar Jung Museum, Hyderabad.

Bid publish date	:	10.07.2024, 10.00 AM.
Bid Submission closing date	:	25.07.2024, 3.00 PM.
Bid opening Date	:	25.07.2024, 3.30 PM.

Further details can be seen at www.eprocure.gov.in/cppp.
- Tender ID:2024_SJM_763360_2

Sd/-
DIRECTOR

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) CIN: U74899DL2000GOI107739

పబ్లిక్ నోటీసు

శ్రీ దిగుట్ల సాయి వెంకట నరేష్ కుమార్, SDE, HRMS - 201002297, సంగారెడ్డి, మెదక్ BA లో పని చేస్తున్న BSNL ఉద్యోగి, తేదీ 11.08.2022 నుండి విధులకు దూరముగా ఉన్నారు. క్రమశిక్షణ పత్రం No. ADMIN/03852/1300/RULE 36/01002297 తేదీ. 16.12.2022 ప్రకారం ఛార్జ్ షీట్ దాఖలు చేయబడినది. BSNL CDA రూల్స్ 2006 లోని రూల్ 36 ప్రకారం డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీ ని నిర్వహించబడింది మరియు విచారణ నివేదిక 05.08.2023 తేదీ న రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా అందుబాటులో ఉన్న చివరిగా తెలిపిన నివాస చిరునామా కి పంపబడినది. పార్టీ నిరాకరించింది అను వ్యాఖ్యల తో పోస్టల్ కవర్ పంపిన వారికి తిరిగి పంపబడినది. దీనికి సంబంధిత నమస్తే తెలంగాణ మరియు, ది హిందూ దిన పత్రికల లో తేదీ. 03.12.2023 న పేపర్ నోటిఫికేషన్ ప్రచురితమైనది. మరియు తదుపరి క్రమశిక్షణ అధికారి అనగా CGMT, BSNL, TELANGANA CIRCLE ఛార్జ్ చేయబడిన అధికారి శ్రీ దిగుట్ల సాయి వెంకట నరేష్ కుమార్ పై పెనాల్టీ విధించుట జరిగినది. క్రమశిక్షణ చర్య తుది పత్రం తేదీ. 20.04.2024 ప్రకారం శ్రీ దిగుట్ల సాయి వెంకట నరేష్ కుమార్‌పై "BSNL సర్వీస్ నుండి నిర్బంధ తక్షణ పదవీ విరమణ అనగా తేదీ. 20.04.2024 నుండి అమలు" అను పెనాల్టీని విధించుట జరిగినది. క్రమశిక్షణ చర్య తుది పత్రం తేదీ. 20.04.2024 కాపీ ని శ్రీ దిగుట్ల సాయి వెంకట నరేష్ కుమార్ యొక్క చివరిగా తెలిపిన నివాస చిరునామా కు పోస్టల్ రిఫరెన్స్ నెంబర్ EN413154284IN తేదీ. 23.04.2024 ద్వారా పంపబడినది. అయితే పోస్టల్ కవర్, డోర్ లాక్ అను వ్యాఖ్యల తో క్రమశిక్షణ అధికారికి తిరిగి పంపబడినది. కావున, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా, శ్రీ దిగుట్ల సాయి వెంకట నరేష్ కుమార్ ప్రచురిత తేదీ. నుండి 7 రోజుల లోపు క్రమశిక్షణ అధికారి నుండి ఫైనల్ ఆర్డర్ ను సేకరించ వలయును. ఈ నోటీసును ప్రచురించడముతో చట్ట ప్రకారం ఛార్జ్ చేయబడిన అధికారి శ్రీ దిగుట్ల సాయి వెంకట నరేష్ కుమార్ తుది ఉత్తర్వులను అందుకొనుట మరియు అంగీకరించినట్లు నిర్ధారింపబడును.

సంతకంతో/- క్రమశిక్షణ అధికారి
CGMT, BSNL, TELANGANA TELECOM CIRCLE, HYDERABAD

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

PUB/0662

ప్రొఫార్మా 10-01
బహిరంగ ప్రకటన

దిగువ సూచించిన సెక్షన్‌లో పూర్తి చేయబడిన సెక్షన్ పైగల రైల్వే లైన్లు మరియు ఆవరణలను వినియోగించు వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది:
సెక్షన్: హైదరాబాద్ డివిజన్: KCG-MBNR BG డబుల్ లైన్ సెక్షన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన OHE విద్యుదీకరణ-ప్రయాణీకుల ప్రజా రవాణా కొరకు loc: 43/37 KM/ చైనేజ్: 43/749.6 MTS నుండి loc: TMX/1049 KM/ చైనేజ్: 44/790.30 mts వరకు తిమ్మాపూర్ యార్డ్ వద్ద కొత్తగా విద్యుదీకరించిన అదనపు లూప్ లైన్ ప్రారంభానికి సంబంధించి.
దక్షిణ మధ్య రైల్వేలో ఫ్రైట్ సర్వీసుల ఆపరేషన్ మరియు ప్రయాణీకుల ప్రజా రవాణా కొరకు OHE mast 43/37 KM/ చైనేజ్: 43/749.6 MTS నుండి loc: TMX/1049 KM/ చైనేజ్: 44/790.30 mts వరకు సికింద్రాబాద్ మరియు మహబూబ్‌నగర్ మధ్య 25000 వోల్టు 50 Hz, ac ఓవర్ హెడ్ ట్రాక్షన్ వైర్లలో తేదీ: 11-07-2024న లేదా ఆతర్వాత విద్యుత్ సరఫరా జరుగును. సదరు తేదీన మరియు సదరు తేది నుండి అన్ని వేళలా ఓవర్‌హెడ్ ట్రాక్షన్ లైన్లలో విద్యుత్ సరఫరా జరుగుతున్నట్టుగా పరిగణించబడును మరియు అనధీకృత వ్యక్తి ఎవరూ తిమ్మాపూర్ అదనపు లూప్‌లైన్‌పై సదరు ఓవర్ హెడ్ లైన్ సమీపంలో పని చేయరాదు లేదా సమీపించరాదు.

ప్రొఫార్మా 10-02
(ACTM Para 21020, Vol II, Part I : Correction Slip no. 32, dated 09-10-2020)
ac 25kV ట్రాక్షన్ ప్రారంభం
"రహదారి వినియోగదారులకు హెచ్చరిక"

దిగువ సూచించిన సెక్షన్‌లో 25KV AC ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ప్రారంభానికి సంబంధించి ప్రజలకు సమాచారమిచ్చు నిమిత్తం ఈ విధంగా ప్రకటించడమైనది:
సెక్షన్: హైదరాబాద్ డివిజన్: SC-MBNR BG డబుల్ లైన్ సెక్షన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన OHE విద్యుదీకరణ-ప్రయాణీకుల ప్రజా రవాణా కొరకు loc: 43/37 KM/ చైనేజ్: 43/749.6 MTS నుండి loc: TMX/1049 KM/ చైనేజ్: 44/790.30 mts వరకు తిమ్మాపూర్ యార్డ్ వద్ద కొత్తగా విద్యుదీకరించిన అదనపు లూప్ లైన్ ప్రారంభానికి సంబంధించి.
దక్షిణ మధ్య రైల్వేలో ఫ్రైట్ సర్వీసుల ఆపరేషన్ మరియు ప్రయాణీకుల ప్రజా రవాణా కొరకు డిఎన్ లూప్ లైన్‌పై తిమ్మాపూర్ యార్డ్ వద్ద loc: 43/37 KM/ చైనేజ్: 43l749.6 MTS నుండి loc: TMX/1049 KM/ చైనేజ్: 44/790.30 mts వరకు, TMX యార్డ్ పరిధిలో ఎల్‌సి గేట్స్ లేనందున మరియు కొత్త ప్రతిపాదిత లైన్ వలన హైట్ గేజ్‌లకు బహిరంగ ప్రకటన వర్తించదు.

A0844 — సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/హైదరాబాద్